
TELANGANA CAPITAL
# తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com
హైదరాబాద్ సంపుటి : 1 సంచిక: 31 శుక్రవారం, మే 10, 2024 కంప్లిమెంటరీ కాపీ పేజీలు : 4

అలా అయితే ఏ రాజకీయ నాయకుడిని
## అరెస్ట్ చేయలేం...


2లో...

- కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వొద్దు
- కోర్టుకు ఈడీ విజ్ఞప్తి
- కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై రేపు ఉత్తర్వులు
- కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ఈడీ
- ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కేమీ కాదన్న ఈడీ
- ప్రచారం కోసం ఓ నాయకుడికి బెయిల్ ఇచ్చిన దాఖలాలు లేవని వెల్లడి

నాలుగో విడత ఎన్నికలకు
## సమీపిస్తున్న గడువు




- 13న దేశవ్యాప్తంగా నాలుగో విడత ఎన్నికలు
- 11న సాయంత్రం ముగియనున్న ప్రచారం
- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఇసి ఏర్పాట్లు
- ఎపిలో సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక ఫోకస్

న్యూఢిల్లీ,మే9: దేశవ్యాప్తంగా నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడింది. మే13న నాలుగో విడత ఎన్నికలు జరుగగనున్నాయి. ఇందులో ఉబయ తెలుగు రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఎపిలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇందుకోసం పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. శనివారం 11వ తేదీ సాయంత్రంతో ప్రచారం ముగి యను ంది. ఈ క్రమంలో ఎన్నికలకు 48 గంటల ముందు అధికారులంతా అప్ర మత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో పలు జిల్లాల్లో సున్ని తమైన ప్రాంతాలు ఉన్నాయని.. అలాంటి చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎండదెబ్బ తగలకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఈసీ రాజీవ కుమార్ సూచించారు. ఈనెల 13 న నాలుగవ దశలో ఎన్నికల జరిగే రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజకుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.


2లో...

## చిరంజీవికి పద్మ విభూషణ్ ప్రదానం..



న్యూఢిల్లీ,మే,9: మెగాస్టార్ చిరంజీవి, అలనాటి నటి వైజయంతిమాల బాలి గురువారం రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మవిభూ షణ్ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పద్మ పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 90 ఏళ్ల వైజయంతిమాల బాలి పద్మ విభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. బాంబే సమాచార్ వ్యవస్థాపకుడు హెూర్ముస్‌జీ ఎన్ కామాబిజెపి నాయకుడు ఓ రాజగోపాల్, లడఖ్ ఆధ్యాత్మిక గురువు తోగ్‌దన్ రిన్‌పోచే(మరణానంతరం), తమిళ నటుడు కెప్టెన్ విజయకాంత్(మరణానంతరం), సిఇఓ కుందన్ వ్యాస్‌కు పద్మ భూషణ్ పురస్కారాల ప్రదానం జరి గింది. ఫాతీమా బీవీ, విజయకాంత్, రిన్‌పోచే తరఫున వారి కుటుంబ సభ్యులు రాష్ట్రపతి నుంచి అవార్డులు స్వీకరించారు. ఈ ఉత్సవానికి ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖర్, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తదితర ప్రముఖులు హాజర య్యారు. దేశానికి చెందిన అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ పేరిట మూడు విభాగాలలో ప్రభుత్వం అందచేస్తుంది.

ఐదు నెలల్లోనే రేవంత్
## సర్కార్‌పై వ్యతిరేకత


బిఆర్ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేశ్ బిగాల



హైదరాబాద్,మే9: అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తెలంగాణ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బీఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేశ్ బిగాల పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ విభాగం ప్రతినిధులు అనిల్‌కూర్మాచలం, తదితరులతో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల్లో భయం మొదలై బీఆర్ఎస్ పై కొందరు పనిగట్టుకొని విషప్రచారం మొదలుపెట్టారన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీ అభ్యర్థుల కోసం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని, తెలంగాణ ఎన్ఆర్ఐలు కేసీఆర్ వెంటే ఉన్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకొంటోందని, కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని ఆయన వెల్లడించారు.

## రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు

- పేదల లిస్ట్ తీసి ఒక్కో మహిళ ఖాతాలో రూ.1 లక్ష జమ చేస్తాం: రాహుల్ గాంధీ
- కులగణన చేస్తే ఎవరు ఎంతమందో తేలుతుందన్న రాహుల్ గాంధీ
- పంద్రాగస్ట్‌లోగా తెలంగాణలో రుణమాఫీ చేస్తాం
- రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు: రాహుల్



2లో...

## కాంగ్రెస్ పార్టీతోనే బడుగుల అభివృద్ధి



- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి

తాడూరు, మే 9 : మరికొద్ది రో జుల్లో జరగబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన ట్లయితే బడుగు బలహీన వర్గాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంద ని కాంగ్రెస్ పా ర్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్ల మెంట్ ఎ న్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచా రంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుం చి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులే దేశవ్యాప్తంగా చెప్పుకోదగినవిగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో పేదలు, బడుగు బలహీన వ ర్గాల వారందరూ ఉపయోగించుకుంటున్న ఉపాధి హామీ పథకాన్ని తెచ్చింది కేంద్రంలో ఉన్న అప్పటి కాం గ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఓటర్లందరూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాం గ్రెస్‌కు మద్దతివ్వాలని తెలిపారు.



రేవంత్ రెడ్డి విను.. 10 కంటే ఎక్కువ
## సీట్లు గెలవబోతున్నాం: షా

హైదరాబాద్,,మే,9: రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తికి కాంగ్రెస్.. భువనగిరి టికెట్ ను కేటాయించిందని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా విమర్శలు చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణకు వచ్చిన అమిత్ షా గురువారం భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూరనర్సయ్య గౌడ్ కోసం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కు కనీసం పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకడం లేదని, భువనగిరిలో రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేసిన చెంచా అయిన వ్యక్తికి టికెట్ ఇచ్చారని ఆయన విమర్శలు చేశారు.

అకాల వర్షాలు ..16 జిల్లాలకు
## ఎల్లో అలర్ట్..



హైదరాబాద్,,మే,9: వైఖాఖమాసం ప్రారంభమైంది. మండు వేస విలో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తున్నాయి. గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. రాగల 24గంటల్లో కూడా పలు జిల్లాల్లో ఉరుములు ,మెరుపులు ఈదురు గాలులతో కూడి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. శుక్రవారం రాష్ట్రంలోని 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటిం చింది. ఈశాన్య రాజస్థాన్ నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకూ కొనసాగిన ద్రోణి గురు వారం మధ్య మహారాష్ట్ర వద్ద కేంద్రీకృతమై ఉపరితల ఆవర్తనంగా ఉత్తర అంతర్గత కర్ణాట క మీదుగా దక్షిణ అంతర్గత కర్ణాటక వరకూ సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మి ఎత్తులో కొనసాగుతోంది. శుక్ర , శని వారాలలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపు లుతోపాటు గంటకు 30నుంచి 40 కి.మి వేగంతో ఈదురు గాలులతో కూడి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది...

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం
## ప్రమాదంలో పడింది...


2లో...

- 18వ లోక్ సభ ఎన్నికలు మన జీవన్మరణ సమస్య : రేవంత్ రెడ్డి
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కిన రిజర్వేషన్లూ ప్రమాదంలో పడ్డాయన్న ముఖ్యమంత్రి
- రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీ నేతలపై రాహుల్ గాంధీ యుద్ధం
- బీజేపీ వాళ్ళకు చెబుతున్నా... ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళను ఆ దేవుడు కూడా క్షమించడు
- దేవుడు గుడిలో ఉండాలి... భక్తి గుండెల్లో ఉండాలన్న రేవంత్
- మోదీ పదేళ్ల పాలనలో ఇచ్చింది గాడిద గుడ్డు అన్న రేవంత్ రెడ్డి

బండి సంజయ్‌తో పైసా
## పని జరిగిందా..?

**కరీంనగర్ కార్నర్ మీటింగ్‌లో పశ్నించిన కేసీఆర్**

కరీంనగర్,మే,9: కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ బండి సంజయ్‌తో పైసా అభివృద్ధి పని జరిగిందా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. 'పోయినసారి మం చికో చెడ్డకో నలుగురు బీజేపీ ఎంపీలను గెలిచారు. నాలుగు రూపాయల పనైనా చేశారా? ఇక్కడ (కరీంనగర్) గెలిచిన బండి సంజయ్ మీకేమైనా పని చేసిండా? ఏమైనా అభివృద్ధి జరిగిందా? అంతా గ్యాసే కదా? ఎంతసేపు లొడలొడా మతం పిచ్చి.. అదోటి ఇదోటి మాట్లాడడం.. పంచాయితీలు పెట్టించు తప్ప ఎవరికేమైనా లాభం జరిగిందా? కరీం నగర్ స్మార్ట్ సిటీ చేయించిందే వినోద్ కుమార్. ఒకనాడు ఎట్లనో ఉన్న కరీంనగర్‌ను రోజు నాతో కొట్లాడి రూ.2వేలకోట్లు తెచ్చి ప్రతి రోడ్డునూ బ్రహ్మండం సుందరంగా తీర్చిదిద్దింది గంగుల కమకలార్' అంటూ గుర్తు చేశారు. 'అభివృద్ధి అంతా మీ కండ్ల ముందే జరిగింది కద. ఏ విధంగా కేబుల్ బ్రిడ్జి వచ్చింది.



ఛత్తీస్‌గఢ్‌లో ఆరుగురు
## నక్సల్స్ లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్,మే,9:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మ జిల్లాలో ఆరుగురు నక్సలైట్లు గురువారం లొంగిపోయినట్లు అధికారి ఒకరు తెలిపారు. లొంగిపోయిన నక్సలైట్లపై మొత్తంగా కలిపి రూ. 36 లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిని దుధి పొజ్జా, అతని భార్య దుధి పొజ్జె,అయతే కొర్సా అలి యాస్ జయక్క, కవసిముడా, కారంనరన్న అలియాస్ భూమా, మడ్కం సుక్కా అలియాస్ రైనూగా జిల్లా ఎస్పి కిరణ్ చవాన్ గుర్తించారు. పొజ్జాపై రూ.8 లక్షల రివార్డు ఉంది.అతను మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా(పిఎల్ జిఎ) బెటాలియన్ నంబర్ 1 సభ్యుడేగాక పీపుల్స్ పార్టీ కమిటీ సభ్యుడు కూడా. పిఎల్‌జిఎ బెటాలియన్ నంబర్ 1 సభ్యురాలైన అతని భార్య పొజ్జెపై కూడా రూ. 8 లక్షల రివార్డు ఉంది. నక్సలైట్ల కోసం జిల్లా పోలీసులు చేపట్టిన పునరావాస చర్యలు నచ్చి పోలీసుల ఎదుట ఈ ఆరుగురు నక్సలైట్లు లొంగి పోయారని ఎస్పి తెలిపారు.

### నాలుగో విడత ఎన్నికలకు

# సమీపిస్తున్న గడువు



మొదటి పేజీ తరువాయి

14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర పరిశీలకులు, ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు రాజీవ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నాల్గవ దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తదితర14 రాష్ట్రాలతో పాటు పలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈనెల 13 న ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. అయితే వీటన్నింటిలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలను ఎంతో సున్నితమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మే 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ముందు 48 గంటలు ఎంతో కీలకమైనవన్నారు. 24 గంటలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని.. హింసకు ఏ మాత్రం అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ప్రత్యేకించి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే నగదు,ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. నాలుగో దశ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధప్రదేశ్ అత్యంత సునిశితమైన రాష్ట్రంగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రత్యేకించి కొన్ని జిల్లాలు సమస్యాత్మకంమైనవిగా గుర్తించడమైందని, ముఖ్యంగా ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాలో తరచుగా పర్యటిస్తూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తమకు నేరుగా తెలియపర్చాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు, వడగాల్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఏమాత్రము ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లు అన్ని షామియానాలతో కవర్ అయ్యేలా చూడాలని, ఓటర్లు కూర్చునేందుకు క్యూలైన్లలో బెంచ్?లను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్, ప్రథమ చికిత్స సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఓటు వేయడం సామాజిక బాధ్యత అనే విషయాన్ని ఎస్.ఎం.ఎస్., షోషల్ మీడియా ద్వారా ఓటర్లను చైతన్య పరుస్తూ ఓటింగ్ శాతాన్ని పెద్ద ఎత్తున పెంచాలని ఆదేశించారు.

# రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు : రాహుల్



మొదటి పేజీ తరువాయి

నర్సాపూర్,మే,9:

దేశంలో కులగణన చేస్తే ఎవరు ఎంతమంది ఉన్నారో తేలుతుందని... ఆ తర్వాత పేదలను ఎంపిక చేసి ఒక్కో కుటుంబం నుంచి ఒక్కో మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. నర్సాపూర్‌లో కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తుందని హామీ ఇచ్చారు. వివిధ వర్గాలు ఎంతనో తేలితే... అప్పుడు అసలైన రాజకీయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. తాము దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తామని... ప్రతి పేద కుటుంబం నుంచి ఓ మహిళను ఎంచుకొని... ఆ మహిళకు ఏడాదికి రూ.1 లక్ష జమ చేస్తామన్నారు. అంటే నెలకు రూ.8500 వస్తాయన్నారు. దీంతో పేదల జీవితాలు మారిపోతాయని పేర్కొన్నారు. ఈ పథకంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ జంప్ అవుతుందని జోస్యం చెప్పారు. ప్రధాని మోదీ ఈ పదేళ్లలో ఎంత అయితే కోటీశ్వరులకు ఇచ్చారో తాము అంతేమొత్తాన్ని పేదలకు పంచుతామని తెలిపారు.

రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయి

రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయన్నారు. స్వాతంత్ర్యం, రాజ్యాంగం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, బయటపారేస్తామని అంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగానికి ముందు దేశంలో పేదలకు ఎలాంటి హక్కులు లేకుండా ఉండేదన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలు, దళితుల హక్కులను రాజ్యాంగం రక్షిస్తోందని పేర్కొన్నారు. రెండు సిద్ధాంతాల మధ్య ప్రస్తుత ఎన్నికలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని... మరెవరినీ రాజ్యాంగాన్ని రద్దు చేయనీయదని హామీ ఇచ్చారు. మీకు దక్కిన హక్కు రాజ్యాంగం వల్ల వచ్చిందనని సభకు వచ్చినవారిని ఉద్దేశించి అన్నారు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ రాజ్యాంగం ద్వారా వచ్చినవే అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థను పెంచి పోషిస్తున్నారన్నారు. రిజర్వేషన్లను తొలగించేందుకు మోదీ ప్రైవేటైజేషన్ చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో కేవలం 2 శాతం ఉన్న వాళ్ల చేతిలో సంపద ఉందన్నారు. ప్రధాని మోదీ దేశంలోని విమానాశ్రయాలను, పోర్టులను అదానీపరం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటే మేం 50 శాతానికి పైగా పెంచుతామని చెబుతున్నామన్నారు. తన పదేళ్ల కాలంలో మోదీ 25 మందిని ట్రిలియనీర్లుగా తయారు చేశారన్నారు.

పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తాం

మోదీ దేశంలోని యువతను నిరుద్యోగులుగా మార్చారని ఆరోపించారు. అదానీ కోసం పెద్ద నోట్ల రద్దు చేశారన్నారు. నరేంద్ర మోదీ రైతులను వేధించారని ఆరోపించారు.

తాము అధికారంలోకి రాగానే మొదట చేసే పని రైతు రుణమాఫీ అని హామీ ఇచ్చారు. తెలంగాణలో పంద్రాగస్ట్‌లోగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ మీ కోసం ప్రభుత్వం పని చేస్తోందని... ఢిల్లీలో తాను సైనికుడిలా పని చేస్తానన్నారు. ద్వేషపు బజారులో ప్రేమ దుకాణాన్ని తెరవడానికే తాము వచ్చామన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడింది: రేవంత్ రెడ్డి



నర్సాపూర్,మే,9:

అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇవాళ ప్రమాదంలో పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సరూర్ నగర్‌లో జరిగిన జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ... 18వ లోక్ సభ ఎన్నికలు మన జీవన్మరణ సమస్య అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలకు దక్కిన రిజర్వేషన్లు కూడా ప్రమాదంలో పడ్డాయన్నారు.

రిజర్వేషన్లను రద్దు చేసేందుకే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా ఈ రోజు బయలుదేరారని విమర్శించారు. ఇందిరాగాంధీ తన చివరి శ్వాస వరకు తెలంగాణ ఎంపీగా ఉన్నారని గుర్తు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్న బీజేపీ నేతలపై మన యువనేత రాహుల్ గాంధీ యుద్ధం ప్రకటించారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోని నాలుగు కోట్ల మంది ప్రజలు రాహుల్ గాంధీకి అండగా నిలిచి రిజర్వేషన్లు కాపాడుకోవాల్సి ఉందన్నారు.

'దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం అడుక్కునే బిచ్చగాళ్లలాగా (మీరు)...రాముడినో, హనుమంతు డినో వాడుకుంటున్నారంటే మిమ్మల్ని ఆ దేవుడు కూడా క్షమించదని చెప్పి బీజేపీవాళ్లకు చెబుతున్నా' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన మాట్లా డుతూ... ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీకి రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ, బోనాల పండుగలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. మన తాతలు, తండ్రులు ఈ పండుగలు చేయలేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ వయస్సు మీద పడిందని... ఇప్పటికైనా ఆయన బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ప్రజలు ఆయనను బండకేసి కొట్టారని, తిరస్కరించారని... ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదన్నారు. మెదక్ నుంచి నీలం మధును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మధును గెలిపిస్తే మెదక్ ప్రాంతానికి మేలు జరుగుతుందన్నారు. ఈ పదేళ్లలో మోదీ మనకు ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమేనని ఎద్దేవా చేశారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉందన్నారు.

# అలా అయితే ఏ రాజకీయ నాయకుడిని అరెస్ట్ చేయలేం...



మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ, మే, 9 : ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కేమీ కాదని... ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని ఈడీ కోర్టుకు తెలిపింది. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ జారీ అంశంపై సుప్రీంకోర్టు రేపు ఉత్తర్వులు వెలువరించనుంది.

అయితే బెయిల్ ఇవ్వడాన్ని ఈడీ వ్యతిరేకించింది. ఈ మేరకు ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ ఈరోజు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఎన్నికల ప్రచారం అనేది ప్రాథమిక, రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన హక్కేమీ కాదని పేర్కొన్నారు. తమకు తెలిసినంత వరకు ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడికి ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. చివరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికైనా సరే ఆ వెసులుబాటు లభించలేదన్నారు.

గతంలో తాము సమన్లు జారీ చేసిన సమయంలోనూ కేజ్రీవాల్ ఇలాంటి కారణాలే చూపించినట్లు పేర్కొన్నారు.

తాము విచారణకు పిలిస్తే ఐదు రాష్ట్రాల ఎన్నికల పేరు చెప్పి విచారణకు గైర్హాజరయ్యారని తెలిపారు. గత మూడేళ్లలో 123 ఎన్నికలు జరిగాయని, సంవత్సరమంతా ఏదో చోట ఏదో ఎన్నిక జరుగుతూనే ఉంటుందని ఈడీ అధికారులు పేర్కొన్నారు. ప్రచారం కోసమే మధ్యంతర బెయిల్ ఇస్తే ఇక ఏ రాజకీయ నాయకుడినీ అరెస్ట్ చేయలేమని... జ్యుడీషియల్ కస్టడీలో ఉంచలేమని తెలిపారు.

# వాహనాలు ఇలా.. చెత్త సేకరణ ఎలా?

వేములవాడ: వాహనాలు మరమ్మతులకు గురి కావడంతో వ్యర్థాలు, చెత్త సేకరణపై తీవ్ర ప్రభావం పడుతోంది. వాటిని బాగు చేయించకపోవడంతో నెలల తరబడి మూలన పడి ఉంటున్నాయి. ఫలితంగా వార్డుల్లో సేకరణ సక్రమంగా జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. వాహనం రాని రోజు స్థానికులు చెత్తను సమీపంలోని ఖాళీ స్థలాలు, రహదారులు పక్కన, మురుగు కాలువల్లో వేస్తున్నారు. దీంతో వార్డుల్లో పారిశుద్ధ్యం లోపిస్తుంది. వేములవాడలో ట్రాక్టర్లు, ఆటోల ద్వారా రోజుకు దాదాపు 20 టన్నుల చెత్త, వ్యర్థాలను సేకరిస్తున్నారు. ఇందులో చాలా వరకు వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఆటోల టైర్లు, ఇంజిన్లు, ఇతరత్రా పాడవ్వడంతో ఇప్పటికే దాదాపు 8 ఆటోలు మూలకు చేరాయి. దీంతో ఉన్న ఆటోలు, ట్రాక్టర్లనే వార్డుల్లో తిప్పి అగ్రహారంలోని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. వాహనాల కొరత కారణంగా పట్టణంలో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాహనాలు మరమ్మతులకు గురై నెలలు గడుస్తున్నా బాగు చేయించడంలో పురపాలక సంఘం అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. పాడైన వాటిని మున్సిపల్



కార్యాలయ ఆవరణలో, సినారె కళామందిరం వద్ద, గ్యారేజీ తదితర ప్రాంతాల్లో పక్కన పెట్టారు. నెలల తరబడి వీటిని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో వాహనాల కొరత ఏర్పడి పట్టణంలో చెత్త సేకరణపై ప్రభావం చూపుతోంది. అయినా అధికారులు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. మున్సిపల్ అధికారుల అలసత్వం కారణంగా పట్టణంలో చాలా ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి.

# వేసవి తాపం.. మారిన షిఫ్ట్ సమయం

కొత్తగూడెం: సింగరేణి ఉపరితల గనుల్లో షిఫ్ట్ వేళలు మారాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం, రెండో షిఫ్ట్ సమయాల్లో యాజమాన్యం మార్పులు చేసింది. సాధారణంగా ఉదయం షిఫ్ట్ 7 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3 గంటలకు ముగుస్తుంది. రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 11 వరకు కొనసాగుతుంది. మూడో షిఫ్ట్ కార్మికులు రాత్రి 11 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు పనిచేయనున్నారు. మొదటి షిఫ్ట్‌ను ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, రెండో షిఫ్ట్‌ను సాయంత్రం 4 నుంచి రాత్రి 12 గంటల వరకు సింగరేణి యాజమాన్యం మార్చింది. ఉపరితల గనుల్లో పనిచేసే ఉద్యోగులకు మధ్యాహ్నం రెండు గంటల విరామాన్ని ప్రకటించింది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల దాకా విరామం కొనసాగుతుంది. ఈ విధానాన్ని సోమవారం నుంచి మే 31 వరకు యాజమాన్యం అమలుచేయనుంది. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో నమోదవుతున్న నేపథ్యంలో ఉపరితల గనుల్లో పనిచేసే ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావటం లేదు. ముఖ్యంగా ఉదయం, రెండో షిఫ్ట్ విధులు నిర్వర్తించే కార్మికులు తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి వ్యాప్తంగా 19 ఉపరితల గనుల్లో సుమారు 17 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుంటారు. ఆపరేటర్లతో పాటు కేబుల్ బాయ్స్, సాంకేతిక సిబ్బంది ఉపరితల గని క్వారీల్లో పనిచేయాల్సి ఉండటంతో ఎండ వేడికి అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది. పట్టణ ప్రాంతాలతో పోల్చితే 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉ



పరితల గని క్వారీల్లో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఉద్యోగులు ఈ గనుల్లో పనిచేసేందుకు అవస్థలు పడుతున్నారు. బొగ్గు ఉత్పత్తిపైనా ప్రభావం పడే అవకాశముంది. షిఫ్ట్ వేళలు మార్చినా పని గంటలు యథావిధిగా ఉన్నాయని కార్మికుల్లో అసంతృప్తి నెలకొంది. సాధారణంగా ప్రతి షిఫ్ట్‌కు ఎనిమిది గంటలను పనిదినం కింద లెక్కిస్తారు. ప్రస్తుతం యాజమాన్యం సమయాలు మార్చినా.. ఎనిమిది గంటల పనిని మాత్రం కుదించలేదు. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు సమయం కేటాయిస్తే బాగుండేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగులు విధుల్లో చేరిన తర్వాత మధ్యలో గంట విరామం ఉంటుంది. భోజన సమయం కింద గంట పాటు విశ్రాంతి ఇస్తారు. ఈ సమయాన్ని భోజనానికి వినియోగించకుండా విధుల్లో చేరింది మొదలు విరామం లేకుండా పనిచేస్తామని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లు.. చోరీలకు అడ్డాలు?

మిర్యాలగూడ బస్టాండ్‌లో నేలచూపులు చూస్తున్న నిఘా నేత్రం మిర్యాలగూడ పట్టణం చింతపల్లి కాలనీకి చెందిన ఓ మహిళ తన బంగారాన్ని బ్యాగులోవేసుకుని ఊరికి వెళ్లేందుకు స్థానిక బస్టాండ్‌లోని నల్గొండ ప్లాట్‌ఫాం వద్ద ఆదివారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో బస్సెక్కింది. బస్సెక్కిన తర్వాత బ్యాగు జిప్ కొద్దిగా తెరచి ఉండడంతో అనుమానం వచ్చి చూడగా.. బంగారం ఉన్న చిన్న పర్సు చోరీకి గురైనట్లు గుర్తించి లబోదిబోమంది. ఆ వెంటనే ఓ వ్యక్తి పర్సు, మరో వ్యక్తి సెల్‌ఫోన్ సైతం చోరీకి గురయ్యాయి. ఇటువంటి ఘటనలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిత్యం అనేకం చోటు చేసుకుంటున్నాయి. అవి నిత్యం వేలాది మంది ప్రయాణించే ప్రాంగణాలు. వారి ద్వారా నిత్యం లక్షల్లో ఆదాయం. అయినా వారి రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోని వైనం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏడు ఆర్టీసీ డిపోలు ఉండగా.. వీటి పరిధిలో నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, భువనగిరి, యాదగిరిగుట్ట ప్రధాన ఆర్టీసీ బస్టాండ్‌లు ఉన్నాయి. వీటి నుంచి నిత్యం వేలాది మంది వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. అయితే ఆయా బస్టాండ్లలో దొంగలు తమ చేతివాటం ప్రదర్శిస్తుండడంతో ప్రయాణికులు రూ.లక్షల్లో నష్టపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి తమ రక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్లలో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిర్వహణ లోపంతో పని చేయకుండా అలంకారప్రాయంగా మారాయి.

దీంతో దొంగతనాలు జరిగినప్పుడు కేసులను ఛేదించడం పోలీసులకు సవాలుగా మారుతుంది. దీంతో కేసులు తేలేది లేదు.. చోరీకి గురైన సొమ్ము తిరిగి వచ్చేది లేదని ప్రయాణికులు వాపోతున్నారు. సీసీ కెమెరాల నిర్వహణ మాది కాదంటే మాది కాదని.. ఆర్టీసీ, పోలీస్ శాఖలు తప్పించుకుంటుండడంతో దొంగలకు పని సులభంగా మారుతోంది. మిర్యాలగూడ బస్టాండ్‌లో దుకాణదారులు చందాలు వేసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా నిర్వహించే నాథుడు లేక మూలన పడ్డాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని బస్టాండ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

# గాలివాన బీభత్సంతో గాఢాంధకారం

ఖమ్మం: ఈదురుగాలులు, పిడుగులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. సాయంత్రం 5 గంటల తదుపరి నగరంతోపాటు, వివిధ ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. చెట్లు, చెట్ల కొమ్మలు పడి విద్యుత్తు స్తంభాలు విరిగిపడ్డాయి. పిడుగుపాటుతో ఇన్సులేటర్లు కాలిపోయాయి. ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్ డివిజన్ల పరిధిలో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. గంటల తరబడి మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నగరంతోపాటు పరిసర ప్రాంతాల్లో గాఢాంధకారం నెలకొంది. టేకులపల్లి, అల్లీపురం, ధంసలాపురం ఉప కేంద్రాల పరిధిలోని పలు ప్రాంతాల్లో రాత్రి పొద్దుపోయే వరకు సరఫరాను ఇవ్వలేకపోయారు. మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.



అక్కడక్కడా వడగళ్లు పడ్డాయి. వెంకటగిరి, గుదిమళ్ల, నంద్యాతండా గ్రామాల పరిధిలో విద్యుత్తు స్తంభాలు విరిగిపడ్డాయి. నియంత్రికలు నేలకూలాయి.

# సంపాదకీయం

శుక్రవారం, మే 10, 2024

## ప్రమాదంలో ప్రజాభిప్రాయం!

సాంకేతికత–ఆధునికత కలిసి క్రోనీ క్యాపిటలిజంతో జత కట్టినప్పుడు అవి స్వాభావికంగా విభేదించే అంశాలకు కూడా వాటి మనుగడ కోసం వేదికలుగా మారుతాయి. ప్రస్తుతం మన దేశంలో నెలకొన్న పరిస్థితులే అందుకు ఒక ఉదాహరణ. సోషల్ మీడియా వేదికగా హిందుత్వ మతోన్మాద శక్తులు.. ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం, తప్పుదోవ పట్టించే వార్తలు, నిర్దిష్ట సమూహాల చుట్టూ అల్లే కుట్ర సిద్ధాంతాలు, సూడో చరిత్రలను వ్యాప్తి చేస్తూ రాజకీయ లక్ష్యాలను సాధించాలని ప్రయత్నిస్తున్నాయి. బడా కార్పొరేట్ కంపెనీల చేతుల్లో ఉన్న ఆ సంస్థలు చేష్టలుడిగి ఒక బలమైన రాజకీయ పార్టీకి అనుకూల వైఖరిని అవలంబిస్తుండటం ఆందోళనకరం. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, వాట్సాప్, యూట్యూబ్ తదితర సంస్థల యూజర్లలో అత్యధికులు భారతీయులే. భారతీయ యూజర్ల కారణంగా ఆ కంపెనీలు లక్షల కోట్లు గడిస్తున్నాయి. అందుకే మన దేశంలో నిష్పక్షపాతం కోసం ఆ కంపెనీలు తమ వ్యాపారాలను పణంగా పెట్టే సాహసం చేయడం లేదు. కొన్ని కంపెనీలు ఆ దిశగా అడుగులు వేస్తున్నా వాటికి తీవ్రమైన ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. సోషల్ మీడియా సంస్థల మార్కెట్ విదిత నిస్సహాయతను మతోన్మాద జాతీయవాద శక్తులు తమ అనుకూల ప్రజాభిప్రాయ నిర్మాణానికి, ప్రత్యర్థుల వ్యతిరేక కథనాల వ్యాప్తికి విచ్చలవిడిగా వాడుకుంటున్నాయి. ఏ ఎన్నికల్లో అయినా ప్రజలే నిర్ణేతలు అనేది సాంప్రదాయ పార్లమెంటరీ సూత్రీకరణ. కానీ, ఆ మెజారిటీ ఓటర్ల ప్రవర్తనను ప్రభావితం చేసే సైకలాజికల్ యంత్రాంగంగా సోషల్ మీడియా మారిపోయింది. అందుకే రాజకీయ పార్టీలు దానిమీద అంతగా ఆధారపడుతున్నాయి. ఆయా వేదికలను వాడుకోవడంలో ఆరితేరిన పార్టీలకు, వాటికి దన్నుగా పనిచేసే మతతత్వ సంస్థలకు, వారి అనుయాయులకు.. ఈ ఎన్నికల్లో ఓటేయనున్న వారిలో అత్యధికులు 18–40 ఏండ్లలోపు ఉన్న మిలీనియల్స్– జెన్–జీలే అధికమని, వారి దైనందిన వ్యక్తిగత జీవితం సోషల్ మీడియాతోనే ముడిపడి ఉన్నదని బాగా తెలుసు. అందుకే ఎప్పుడో మొదలుపెట్టిన మాయల ప్రచారాన్ని ఇప్పటికీ దూకుడుగా కొనసాగిస్తున్నారు. వీ–డెమ్ లాంటి ప్రతిష్ఠాత్మక పరిశోధన సంస్థలు 2023 నాటికే మన దేశాన్ని ఎన్నికల ద్వారా ఏర్పాటైన నియంతృత్వంగా గుర్తించాయి. 'సామాజిక భ్రమల్లోకి నెట్టివేసిన సమాజంలో ప్రజలు వాళ్లకు రుచించని ఆధారాలను తిరస్కరిస్తారు. ఆకర్షణీయంగా ఉన్న తప్పులనే నమ్మి కీర్తిస్తారు. అలాంటి భ్రమలను సృష్టించేవారు వారికి యజమానులుగా మారుతారు. కానీ, ఆ భ్రమల్ని తొలగించే వాళ్లు శత్రువులుగా మిగిలిపోతారు' అని ఫ్రెంచి సోషల్ సైకాలజిస్ట్ గుస్తవే లేబాన్ చేసిన హెచ్చరికను ఈ పరిస్థితి గుర్తుచేస్తున్నది. దేశ ఆర్థిక పరిస్థితి, విద్య, నిరుద్యోగం, ఆకలి, శాంతిభద్రతలు, ఆరోగ్యం, చరిత్ర, సైన్సు.. ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా దేశంలో వాస్తవిక పరిస్థితి ఒకలాగా ఉంటే సోషల్ మీడియా వేదికగా కుప్పలుతెప్పలుగా పుట్టుకొచ్చిన సూడో చరిత్రకారులు మాత్రం అందుకు భిన్నంగా అభూత కల్పనలను సృష్టిస్తున్నారు. ప్రామాణిక గణాంకాలకు, చారిత్రక పరిశోధనలకు సైతం అంతుచిక్కని విధంగా కథనాలు వండి వారుస్తూ సాధారణ ప్రజలను భ్రమల్లోకి నెట్టేస్తున్నారు. వాళ్లు సృష్టిస్తున్న వదంతులు, దుష్ప్రచారాలన్నీ చాలామంది జేబుల్లోంచి (ఫోన్) మెదళ్లలోకి ప్రవేశించినవే. ఇలాంటి సూక్ష్మ, స్థూల అంశాలను పరిశీలించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రపంచాన్ని కలవరపెడుతున్న తప్పుడు సమాచారం విపత్తును తక్షణం ఎదుర్కొనే దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉందని హెచ్చరించింది.

స్క్రీన్ వెనకాల మారుపేర్లతో, మారుఫొటోలతో లేదా ఒక వ్యక్తిగా, ఒక మీడియా సంస్థగా, ఫేస్‌బుక్ పేజీలుగా, వాట్సాప్ గ్రూపులుగా నడిచే ఈ ఆన్‌లైన్ గుంపులు, ప్రభావకులు కేవలం వారు పనిచేస్తున్న పార్టీ రాజకీయ ప్రత్యర్థుల మీద, పార్టీల మీద వ్యతిరేక ప్రచారాలతో ఆగిపోలేదు. బలహీనమైన, సాంస్కృతికంగా భిన్నమైన మైనారిటీలను, దళితులు, ఆదివాసీలను ఎంచుకుని వారి సంస్కృతిని, అస్తిత్వాన్ని, మనుగడనూ ప్రశ్నిస్తున్నారు. వ్యతిరేక రాజకీయ అభిప్రాయాలున్న వ్యక్తుల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. చరిత్ర వాఖ్యానానికి సంబంధించిన ఏ విద్యార్హత లేని ఒక ప్రభావకుడు 'అసలు కులానికి, హిందూమతానికి సంబంధమే లేదు, అది బ్రిటిష్‌వాళ్ల సృష్టి' అని అంటాడు. ఇంకొకాయన 'అసలు అంబేద్కర్‌కు చదువే రాదు, రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర ఏమీ లేదు' అని అంటాడు. దళితులకు, ఇతర వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ల వల్లనే దేశం వెనుకబడిందని ఇంకొక ఐటీ సెల్ భటుడు తీర్పు ఇస్తాడు. మైనారిటీలను నేరగాళ్లుగా, వారు ఉండే ప్రాంతాల్లో వేరే వాళ్లకు రక్షణే లేదని, అక్కడ ప్రభుత్వ యంత్రాంగం అసలు పని చేయదని ఇంకొందరు కథలు వ్యాప్తి చేస్తారు. ఇంకాస్త తలపండిన ప్రభావకులైతే మేధోమథనాల పేరు మీద చర్చలు పెట్టి, దళితులు, మైనారిటీల మీద, రాజ్యాంగం మీద బురద జల్లే ప్రయత్నం చేస్తారు. చరిత్ర అంతా తప్పు అని తీర్మానించేస్తారు. గత వైభవాన్ని మళ్లీ తీసుకొస్తానని యువకులు, మధ్య తరగతి వారిని రెచ్చగొట్టి 90 ఏండ్ల కిందట జర్మనీలో అడాల్ఫ్ హిట్లర్ అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత జోసెఫ్ గోబెల్స్‌ను సాంస్కృతిక–ప్రాపగండా శాఖమంత్రిగా నియమించారు. చరిత్ర, సైన్స్, అర్థ శాస్త్రం, రేడియో, సినిమా, సాహిత్యం, పత్రికలు, పిల్లల ఆటలు–పాటలు, బొమ్మలు.. ఇలా ఏ రంగాన్ని కూడా వదలకుండా అన్నింటిని ఆయన యూదు వ్యతిరేక అంశాలతో నింపేశారు. ఫలితంగా ఇటువంటి సోషల్ మీడియా లేని ఆ కాలంలో జరిగిన యూదుల ఊచకోత ఒక నెత్తుటి చరిత్రకు సాక్ష్యంగా మిగిలిపోయింది. ఈ ఎన్నికలకు నెలరోజుల ముందు యూట్యూబ్ వంటి వేదికల మీద ప్రభావకులుగా చెలామణిలో ఉన్న సుమారు 24 మందికి కంటెంట్ క్రియేటర్స్ పేరిట ప్రధాని మోదీ అవార్డులను అందజేసింది. ఆ పురస్కారాలను అందుకున్నవారిలో సగానికి పైగా బీజేపీ ఎదుగుదలకు తోడ్పడ్డవాళ్ల లేదా ఆ పార్టీ భావజాలాన్ని వ్యాప్తి చేసినవాళ్లే. వారికి ఇచ్చిన గుర్తింపు, ప్రోత్సాహం అట్లాంటి విషయాల హేతుబద్ధతను, శాస్త్రీయతను పక్కకుపెట్టి నమ్మిన విషయం ప్రమాదకరమని తెలిసినా, ఎలాగైనా ప్రచారం చేసే వాళ్లకొక ఉత్ప్రేరకం లాంటిది. నేడు సోషల్ మీడియా ప్రభావకులుగా చెలామణి అవుతున్న వేలాదిమంది ఆన్‌లైన్ పోకిరిల చేతుల్లో బహుశా కొన్ని కోట్ల మంది ఓటర్ల మెదళ్లు ఉన్నాయి. వాళ్లు ఎన్నికల్లో ఓటర్ల నిర్ణయాన్ని మాత్రమే కాదు, తదనంతరం జరిగే పరిణామాల్లో వారి పాత్రను ప్రభావితం చేయబోతున్నారనేది ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, అదే నిజం.

# సంజయ్ రాజకీయ అజ్ఞాని

- ఎంపీ ల్యాండ్ నిధులను వినియోగించలేదు

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం

గన్నేరువరం మండల కేంద్రంలో గురువారం సీపీఐ, కమ్యూనిస్టు,కాంగ్రెస్ పార్టీలు కలిసి ఉమ్మడిగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి ఎంపీ బండి సంజయ్ కుమార్ ఒక రాజకీయ అజ్ఞాని అని అన్నారు. 5 ఏళ్లలో వచ్చిన ఎంపీ ల్యాండ్ నిధులు రూ.25 కోట్లను వినియోగించలేదన్నారు. మతం పేరుతో దేవుళ్ళ పేరుతో ఓట్లను విమర్శించాడు. కరీంనగర్ ఎంపీ నియోజకవర్గంలో బండి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నుండి పైసా పని చేయలేదన్నారు. దేశ భద్రతకు ముప్పు ఉందని ఎన్ ఐ ఏ వాడుకుంటుంది. బండి సంజయ్ మహాలక్ష్మి ఆలయం,భాగ్యలక్ష్మి ఆలయం అని కాలయాపన చేశాడు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును కాంగ్రెస్,సిపిఐ, కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు కలిసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

**బీజేపీ మతం పేరుతో ఓట్లను అడగడం తగదు.....**
**మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

సిపిఐ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి చాట వెంకటరెడ్డి మాట్లాడుతూ... బిజెపి వాళ్లు మతం పేరుతో ఓట్లు అడగడం తగదన్నారు.దేవాలయాల పేర్లు,జై శ్రీరామ్ పేరుతో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని విమర్శించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల పక్షాన ఉ ందన్నారు. రైతులకు అన్యాయం చేసిందన్నారు. రైతులు ధర్నాలు చేసి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తే స్పందించ లేదన్నారు.ఎస్సీ,ఎస్టీలు బీసీలపైన జర్నలిస్టుల పైన వరహారా రావు, వారిపై అణిచివేయాలని చూసిందన్నారు. ఇప్పటికైనా ఓటర్లు పేదల వ్యతిరేకి అయిన బిజెపి పార్టీ,ఇటు టిఆర్ఎస్ మాయమాటలకు లొంగవద్దన్నారు. భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని కోరారు. అనంతరం దుకాణాల సముదాయాల వద్ద కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలోనాయకులు మర్రి వెంకటస్వామి, చిట్యాల అనంతరెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ముసుకు ఉపేందర్ రెడ్డి, అలువాల కోటి,బొడ్డు సునీల్,బూర వెంకటేశ్వర్లు, న్యాత జీవన్, నరసింహారెడ్డి, బుర్ర నర్సయ్య, దొగ్గలి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎన్నికల సమయంలో రెచ్చగొట్టే మాటలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు. గురువారం చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశిరెడ్డిపల్లె గ్రామంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ : సరైన పత్రాలు లేనటువంటి 20 ద్విచక్ర వాహనాలు,సీజ్ చేయడం జరిగిందని . సబంధించిన వాహన దారులకు సరైన పాత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తమయెక్క ఓటు ప్రశాంత వాతవరంలో వినియెగించుకోవాలని,ఎన్నికల సందర్భంగా ప్రజలు యువకుల రెచ్చగొట్టే మాటలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో పోలీస్ వేరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా నిర్ణిత సమయం కన్నా ముందే పోలింగ్ కేంద్రాలు చేరుకొని ఓటు వినియెగించుకొని సహకరించాలని సూచించారు.

నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి, జూదం లాంటి చెడు లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,గ్రామాల్లో గంజాయి తాగిన, విక్రయించిన నేరం అని గంజాయి కి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉ ంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డీఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ లు వెంకటేశ్వర్లు, వెంకటేష్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్ ఎంపీగా వినోద్‌ను గెలిపించండి

## - మాదిగ రాజకీయ పోరాట సమితి పిలుపు



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ చొప్పదండి:

కరీంనగర్ మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గా బోయినపల్లి వినోద్ కుమార్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఎం.ఆర్.పి.ఎస్ మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా నాయకుడు అక్కపాక శశి కుమార్ మాదిగ పిలుపు నిచ్చారు. గురువారం చొప్పదండి మండల కేంద్రంలో BN రమేష్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు చొప్పదండి సంఘ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని సమావేశ అనంతరం భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల అభివృద్ధికై దళిత బంధు పథకం, ఎవరు అడగని, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టించాడని దళితుల అభివృద్ధికి కృషి చేశాడని అన్నారు . కాంగ్రెస్ పార్టీ మాదిగలకు మంత్రివర్గంలో చోటు ఇవ్వకపోవడం, 6 గ్యారంటీ పథకాలను, అమలు చేయకపోవడం, ఇలా దళితులకు మొండి చేయి చూపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని మాజీ ఎంపీ, బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించుకుంటే, అనుభవం ఉన్నది కాబట్టి అభివృద్ధి చేసి చూపెడతారు, కాబట్టి కార్ గుర్తుకే ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించుకుంటాంఅని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా నాయకులు, అక్కపాక శశి మాదిగ, అంజన్న మాదిగ వి, కే అరుణ్ మాదిగ, కె అనిల్ మాదిగ శివ మాదిగ , అరుణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్కూళ్లలో మరమ్మతు పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

- పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ అనురాగ్ జయంతి

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ రాజన్న సిరిసిల్ల:



అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన స్కూళ్లలో మరమ్మతు పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన పై జిల్లాలోని ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ ఈఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి గురువారం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన స్కూళ్లలో విద్యుత్ సరఫరాలో లోపాలు సరిచేయాలని, ఫ్యాన్లు లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మరుగుదొడ్ల వద్ద నీటి సరఫరా సరిగా ఉందా లేదా? చూసుకోవాలని నల్లాలు లేకపోతే పెట్టించాలని సూచించారు. తాగునీటి ట్యాంకు వద్ద ట్యాబులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో కూలర్ ఏర్పాటు చేయాలి

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు కూలర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా పోలింగ్ కేంద్రాలు నీటి వసతి, టెంటు, ఎన్నికల సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ మేరకు బడ్జెట్ కూడా ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. అధికారులు పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి ఖీమ్యా నాయక్, జెడ్పి సీ ఈ ఓ ఉమారాణి, డీపీఓ వీర బుచ్చయ్య, డీఈవో రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



తెలంగాణ క్యాపిటల్, న్యూస్ గన్నేరువరం:

గన్నేరువరం మండల పరిధిలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన గుర్రం రమేష్, జంగపల్లి గ్రామానికి చెందిన శతాధిక సంవత్సరాల వృద్ధురాలు వెంగళ రాజవ్వ(108) ఇటీవల మృతి చెందగా గురువారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నాయకులు మృతుల కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు బియ్యం అందజేశారు.ఈకార్యక్రమంలో మండల పద్మశాలి సంఘ అధ్యక్షుడు గుంటుక లింగయ్య, ప్రధాన కార్యదర్శి బూర శ్రీనివాస్, నాయకులు నర్సయ్య,అడెపు శ్రీనివాస్, రంగయ్య, ఆంజనేయులు,రవి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బస్సు యాత్రకు సిరిసిల్ల సిద్ధం

- నేడు కార్మిక క్షేత్రానికి గులాబి బాస్
- రోడ్ షో కోసం భారీగా ఏర్పాట్లు
- ఏర్పాట్లు పరిశీలించిన తోట ఆగయ్య



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ రాజన్న సిరిసిల్ల

కార్మిక క్షేత్రం సిరిసిల్ల పట్టణం గులాబీ అధినేత కేసిఆర్ రాకకోసం సిద్ధమైంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ బస్సుయాత్ర నేడు శుక్రవారం సిరిసిల్లకు చేరుకుంటుంది. స్థానిక కొత్తచెరువు నుండి నేతన్న చౌక్ వరకు నిర్వహించనున్న రోడ్ షో లో గులాబీ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ప్రజలను ఉ ద్దేశించి ప్రసంగిస్థారు. కెసిఆర్ పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ నేతలు సిరిసిల్లలో భారీగా ఏర్పాట్లు చేశారు. రోడ్ షో కొనసాగుతున్న ప్రాంతాల్లో గులాబీ జెండాలతో అలంకరించారు. రోడ్ షోలో వెయ్యి మంది కళాకారులతో కవాతు నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. కేసీఆర్ బస్సు యాత్ర నేపథ్యంలో ఈ రోజు రాత్రికే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్లకు చేరుకోనున్నారు. కెసిఆర్ పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. వేలాదిగా జనం రోడ్ షో కు రానున్న సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో రేపు మధ్యాహ్నం నుంచే ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని అందుకు ప్రయాణికులు సహకరించాలని కోరారు. జిల్లా ప్రజలు, గులాబి శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి రోడ్ షో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్, రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, తదితర నాయకులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన 6 గురికి జైలు శిక్ష

## - కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కరీం ఉల్లా ఖాన్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ క్రైమ్ కరీంనగర్:** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురికి జైలు శిక్ష పడిందని కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కరీం ఉల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ పట్టణంలో వాహనాలు నడుపుతు పట్టుబడిన (25) మంది వ్యక్తులను కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు గురువారం కరీంనగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ అందులో నుండి ఒక వ్యక్తికి పది రోజుల జైలు శిక్ష, ఒక వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష, ఒక వ్యక్తికి ఐదురోజుల జైలు శిక్ష, ముగ్గురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష మరియు మొత్తం రూ, 12,500/- జరిమానా విధించడం జరిగిందనీ మరియు మిగతా పందొమ్మిది మంది వ్యక్తులకు 32,000/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని ప్రస్తుతం ఎన్నికల సమయం అయినందున కరీంనగర్ పట్టణంలో ప్రతిరోజు స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమాలు ఉంటాయని ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడిపినచో జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని, ఇప్పటి వరకు ఈ సంవత్సరములో నూట అరవై (160) మంది వ్యక్తులకు జైలు శిక్ష పడినదని, కావున మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అదేవిధంగా జైలు శిక్షకు గురి కావద్దని మరియు జైలు శిక్ష పడిన వ్యక్తుల యొక్క లైసెన్స్ లు కూడా సస్పెండ్ చేయడానికి RTO కార్యాలయానికి సిపారసు చేయడం జరుగుతుందని ప్రస్తుతం ఎన్నికల సమయం అయినందువల్ల కరీంనగర్ పట్టణంలో ప్రతిరోజు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రమేష్ మరియు రిజర్వు ఇన్ స్పెక్టర్ స్వామి ల ఆద్వర్యములో ప్రత్యేక తనిఖీలు ఉంటాయని కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కరీం ఉల్లా ఖాన్ తెలిపారు.

# ప్రధాని మోడీ నీ కలిసిన బీజేపీ మండలాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడకు విచ్చేసిన. భారత ప్రధానమంత్రి మోడీని బీజేపీ ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షుడు కలిశారు .మోడీని కలవడం చాలా అదృష్టం అని మోడీని కలుస్తానని కలలో కూడా ఊహించలేదని ఇలాంటి అదృష్టం లభించడం పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నానని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గత 15 ఏళ్లుగా బీజేపీ పార్టీలో పని చేస్తున్నానని ఇటీవలే మూడు నెలల క్రితం మండలాధ్యక్షుడు గా పనిచేసే అవకాశం లభించిందని ఇలా మోడీ నీ కలిసే అవకాశం దక్కిందని,రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 15 మంది పార్టీ మండలాధ్యక్షులకు మోడీని కలిసే అవకాశం లభించిందని పేర్కొన్నారు,పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటాదనడానికి ఇది నిదర్శనం గా భావిస్తున్నానని అన్నారు..

# దేశంలో తగ్గిన హిందువుల జనాభా.. మైనారిటీల జనాభా పైకి



న్యూఢిల్లీ: భారతదేశంలో మెజారిటీగా ఉన్న హిందూ మతం జనాభా గణనీయంగా తగ్గింది. 1950 నుంచి 2015 మధ్య కాలంలో దేశంలో హిందువుల జనాభా వాటా 7.81 శాతం తగ్గినట్లు ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి(ఇఎసి-పిఎం) తన నివేదికలో వెల్లడించింది. ఒకపక్క దేశంలో హిందువుల జనాభా తగ్గిపోగా మరోపక్క బౌద్ధులు, సిక్కులు, ముస్లింలు, క్రైస్తవులతోసహా మైనారిటీల జనాభా పెరిగింది. అయితే సార్శీలు, జైనుల జనాభాలో మాత్రం తగ్గుదల కనిపించింది. ఇతర పొరుగు దేశాలలో మెజారిటీ మతస్తుల జనాభా పెరుగుదల ఉండగా భారత్‌లో మాత్రం భిన్నంగా ఉండడం గమనార్హం. 1950లో భారత జనాభాలో హిందువుల వాటా 84.68 శాతం ఉండగా 2015 నాటికి అది 78.06 శాతానికి తగ్గింది. ముస్లింల జనాభా మాత్రం 1950లో 9.84 శాతం ఉండగా 2015 నాటికి అది 14.09 శాతానికి చేరుకున్నట్లు అధ్యయనంలో వెల్లడైంది. హిందువుల జనాభా పొరుగుదేశమైన మయన్మార్‌లో 10 శాతం తగ్గగా నేపాల్‌లో అధిక సంఖ్యాక మతమైన హిందూ జనాభాలో 3.6 శాతం తగ్గుదల ఉందని నివేదిక తెలిపింది. 2024 మే నెలలో విడుదలైన ఈ నివేదికన 167 దేశాలలో జనాభా సరళిని అధ్యయనం చేసింది. భారత్‌లో మైనారిటీలకు రక్షణ లభించడమేగాక వారు వృద్ధి చెందుతున్నారనడానికి ఈ లెక్కలే నిదర్శనమని నివేదిక పేర్కొంది. మైనారిటీల జనాభా పెరుగుదలకు కారణాలను విశ్లేషించడం తమ ఉద్దేశం కాదని, మైనారిటీలకు సమాజంలో తగిన ప్రాతినిధ్యం లభిస్తున్నదా లేదా అన్న విషయంపైనే తాము దృష్టి సారించామని నివేదికలో పేర్కొన్నారు. మైజారిటీ జనాభా వాటా తగ్గడం, మైనారిటీ జనాభా వాటా పెరగడాన్ని బట్టి అన్ని విధానపరమైన చర్యలు, రాజకీయ నిర్ణయాలు, సమాజపరమైన ప్రక్రియలు సమసమాజ స్థాపనకు తగిన వాతావరణాన్ని నిర్మించడానికి దోహదపడాలని నివేదిక పేర్కొంద.ఇ ఇదిలా ఉండగా..నివేదికపై బిజెపి నాయకులు వెంటనే తీవ్రంగా స్పందించారు. దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ మనకు మిగిల్చింది ఇదేనని బిజెపి ఐటి సెల్ అధిపతి అమిత్ మాల్వీయ వ్యాఖ్యానించారు. వారికే ఈ దేశాన్ని వదిలిపెడితే భారత్‌లో హిందువులకు స్థానం మిగలదని ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సొంత దేశంలో హిందువులను ఎనిమిదవ తరగతి పౌరులుగా పరిగణించారని ఆంధ్రప్రదేశ్ బిజెపి ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి ఆరోపించారు.

# మల్కాజిగిరిలో స్థానికుడికే ఓటేయండి: కెటిఆర్

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్‌లో ఉండాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న ఈటల రాజేందర్, సునీతా మహేందర్ రెడ్డి ఇద్దరూ పొలిటికల్ టూరిస్టులు అని, మే 13 తర్వాత మళ్లీ వారు కనబడరు అని పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిది తాండూరు అని. వాస్తవానికి చేవెళ్ల సీటు అడిగితే బలవంతంగా రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరి సీటు కట్టబెట్టారన్నారు. . ఆమె కూడా బలవంతంగానే ప్రచారం చేస్తోందని, ఆమె ఓడిపోతే మళ్లీ తాండూరు వెళ్లాల్సిందేనన్నారు. . ఇక ఈటల రాజేందర్‌ది కూడా మల్కాజ్‌గిరి కాదని, . ఆయన




హుజురాబాద్ వెళ్లిపోవాల్సిందేనే వెల్లడించారు.. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాత్రం లోకల్. ఉప్పల్‌లోనే ఉంటారని, మన మధ్యలోనే ఉండే వ్యక్తి అంటూ ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. ఐదు నెలల కింద మస్తు మాటలు చెప్పిండు రేవంత్ రెడ్డి. ఆడబిడ్డలకు స్కూటీలు, తులం బంగారం ఇస్తా అన్నాడు. రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తా అన్నాడు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కానీ ఏ ఒక్కటీ కూడా అమలు కాలేదు. ఐదు నెలల నుంచి చిల్లర మాటలు ఉద్దెర మాటలు మాట్లాడుతున్నాడు. తెలంగాణ పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది. సినిమాలో విలన్ డైలాగులు తప్ప ఒక్క మంచి పని చేయలేదు. కొత్త ఇండస్ట్రీలు వచ్చుడేమో కానీ.. ఉన్న ఇండస్ట్రీలు వెళ్లిపోతున్నాయి. ఫార్మా సిటీని రద్దు చేశారు. ఇలా తెలివి తక్కువోళ్లకు అవకాశం ఇస్తే కరెంట్, ఉద్యోగాలు రావు. రియల్ ఎస్టేట్ ఢమాల్.. ఇచ్చిన గ్యారెంటీ నిలుపుకోలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ సాధించుకోవాలంటే పార్లమెంట్‌లో మనం శాసించే పరిస్థితి ఉండాలన్నారు. కాంగ్రెస్ , బీజేపీ ఎంపీలు.. రాహుల్ గాంధీ, మోదీ చెప్పింది చేస్తారు. తెలంగాణ గురించి దమ్మున్న నాయకులే కొట్లాడుతారు. జూన్ 2వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసి తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతం అయితే.. హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. ఒక్క చిన్న పని కూడా చేసుకునేందుకు అవకాశం ఉండదు. మోరీ, నాలా నిర్మించాలన్నా, రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి పోయి అడగాలి. కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదనను అడ్డుకోవాలంటే గులాంబీ జెండా పార్లమెంట్‌లో ఎగరాలి. రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , మల్కాజ్గిరి ఎన్నికల ఇంచార్జ్ నందికంటి శ్రీధర్ , బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,హాజరయ్యారు. .. కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మల్కాజిగిరి యూత్,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లకాగితంపై సంతకం చేయించి రేప్ కేసు పెట్టారు

కోల్‌కతా: లోక్‌సభ ఎన్నికల వేళ పశ్చిమబెంగాల్‌లో సందేశ్‌ఖాలీ ఆందోళనల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఇదంతా బీజేపీ కుట్రేనని తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. ఇప్పుడు ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. తమపై అకృత్యాలకు పాల్పడ్డారంటూ టీఎంసీ నేతలపై ఫిర్యాదు చేసిన ముగ్గురు మహిళల్లో ఒకరు తాజాగా తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు.




తాను ఎలాంటి వేధింపులకు గురికాలేదని, స్థానిక బీజేపీ కార్యకర్తలు తనతో బలవంతంగా తెల్లకాగితంపై సంతకం చేయించారని ఆరోపించారు. "బీజేపీ మహిళా మోర్చా విభాగానికి చెందిన కొందరు నేతలు, ఇతర కార్యకర్తలు ఆ మధ్య మా ఇంటికి వచ్చారు. పీఎంఏవైలో పేరును చేర్చుతామంటూ తెల్లకాగితంపై నా సంతకం తీసుకున్నారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి టీఎంసీ నేతలపై లైంగిక వేధింపుల ఫిర్యాదు చేయించారు. నేనెప్పుడూ రాత్రివేళ ఆ పార్టీ ఆఫీసుకు వెళ్లలేదు. నాపై ఎలాంటి అకృత్యాలు జరగలేదు" అని ఆ మహిళ పేర్కొన్నారు. తన వల్ల తప్పు జరిగిందని తెలుసుకుని ఇప్పుడు కేసును వెనక్కి తీసుకున్నానని చెప్పారు. ఈ విషయం తెలిసి కొందరు బీజేపీ నేతలు బెదిరిస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని కోరుతూ పోలీస్‌లకు మరో ఫిర్యాదు చేశారు. ఆ మహిళ ఆరోపణలను బీజేపీ నాయకులు ఖండిస్తున్నారు. ఇదిలా ఉండగా సందేశ్‌ఖాలీ సంఘటన బీజేపీ కుట్ర అని ఆరోపించిన టీఎంసీ, ఇటీవల స్టింగ్ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారి ఉన్నట్టు బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్ వ్యాఖ్యానించడం ఈ వీడియోలో కనిపించింది. షాజహాన్ షేక్ సహా ముగ్గురు తృణమూల్ నేతలపై అత్యాచార ఆరోపణలు చేసేలా స్థానిక మహిళలను ప్రేరేపించాలని సువేందు తనకు సూచించినట్టు అతడు వీడియోలో చెప్పారు. ఈ నేపథ్యంలో సందేశ్‌ఖాలీ వ్యవహారంపై టీఎంసీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించనుంది. వీడియో ఆధారంగా బీజేపీ నేత సువేందు, ఇతరులపై ఫిర్యాదు చేస్తామని టీఎంసీ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ మేరకుఈసీకి లేఖ రాస్తామని తెలిపాయి. అయితే ఈ వీడియోను బీజేపీ నేతలు ఖండిస్తున్నారు. అది మార్ఫింగ్ వీడియో అని, కృత్రిమ మేథ (ఏఐ)తో తన స్వరాన్ని రూపొందించి అందులో పెట్టారని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్ ఆరోపించారు. దీనిపై సిబిఐకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

# పోలింగ్ కేంద్రంలో ఓటేసిన బాలుడు

న్యూఢిల్లీ : ప్రస్తుతం దేశంలో దశల వారీగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలు లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ పూర్తయింది. ఈ నేపథ్యంలో ఒక పోలింగ్ కేంద్రంలో ఓ బాలుడు ఓటు వేస్తోన్న వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దానిపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం మధ్యప్రదేశ్ లోని బెరాసియా ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బెరాసియా ప్రాంతానికి చెందిన వినయ్ మెహర్, బీజేపీ స్థానిక నేత. తన మైనర్ కుమారుడితో కలిసి ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చాడు. తన తండ్రి స్థానంలో ఆ పిల్లాడు ఈవిఎం బటన్ నొక్కి బీజేపీకి ఓటు వేశాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. దాంతో ఇవి కాస్తా కాంగ్రెస్ సీనియర్ నేత కమల్‌నాథ్ దృష్టికి చేరాయి. "బీజేపీ.. ఎన్నికల సంఘాన్ని పిల్లల ఆటవస్తువుగా మార్చింది. బీజేపీ నేత వినయ్ మెహర్ తన ఓటును కుమారుడితో వేయించారు. ఆ తతంగాన్ని వీడియో తీసి, ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. పిల్లల్ని, మొబైల్ ఫోన్లను లోపలికి ఎలా అనుమతించారు? దీనిపై ఏమైనా చర్యలు ఉంటాయా ? అని కమల్‌నాథ్ ప్రశ్నించారు.




దీనిపై ఎన్నికల సంఘం నుంచి స్పందన రావాల్సి ఉంది. గుజరాత్ లోని దాహెూద్ లోక్‌సభ నియోజక వర్గ పరిధి లోని ఓ పోలింగ్ కేంద్రంలో కూడా ఇదే తరహా సంఘటన ఒకటి జరిగింది. కేంద్రం లోపల నుంచి వీడియోను ప్రత్యక్ష ప్రసారం చేసిన విజయ్ భాభోర్‌ను పోలీస్‌లు అరెస్ట్ చేశారు. అతడు స్థానిక బీజేపీ నేత కుమారుడు. ఇలాంటి చర్యతో ప్రజాస్వామ్యాన్ని అవమానించారంటూ కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది.

# కశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు సహా ఇద్దరి హతం

శ్రీనగర్ : కశ్మీర్ లోని కుల్గామ్ జిల్లాలో బుధవారం రాత్రి భద్రతా బలగాలు, టెర్రరిస్టులకు మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్టు సహా మరో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. దక్షిణ కశ్మీర్ కుల్గామ్ లోని రెడ్వానీ పయీన్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి భద్రతా దళాలు చేపట్టిన గాలింపు మంగళవారం వరకు కొనసాగింది. ఈ సమయంలో ముగ్గురు ఉగ్రవాదులు ఎదురుపడగా, ఇరు వర్గాల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులు వాంటెడ్ టెర్రరిస్ట్ బాసిత్ అహ్మద్‌దార్, లష్కరే తోయిబాకి చెందిన మోడిన్ గుల్జార్, ఫహీమ్ అహ్మద్ బాబా గా గుర్తించారు.

